విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, బుధవారం 26, నవంబరు 2025

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జ్ దుర్గా కళ్యాణ్

విశాలాంధ్ర-ఉరవకొండ: మహిళలు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవ అధికార కమిటీ చైర్మన్ డి.దుర్గా కళ్యాణి తెలిపారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జ్ దుర్గా కళ్యాణి మహిళలకు ఉన్న హక్కులు, చట్టాలు పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఫోక్సో యాక్టివ్ 498ఏ యాక్టు, ఆస్తిలో మహిళలకు వాటాలు చిన్నపిల్లలకు పెళ్లిళ్లు, గృహహింస, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు మొదలైన మహిళా చట్టాలపై ఆమె మహిళలకు విసిదీకరించారు ఎవరికైనా సమస్యలు ఉన్నా న్యాయపరమైన సహాయం కోసం మండల న్యాయ సేవా అధికార కమిటీని సంప్రదించవచ్చు అని తెలిపారు. వెలుగు అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

'సెంట్రల్ యూనివర్సిటీకి ఎంపీ నిధులు ఇస్తాం'

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: బుక్కరాయసముద్రం మండలం జంతలూరు వద్ద ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సి.యూ.ఏ.పి) శాశ్వత క్యాంపస్‌ను ఎంపీ అంబికా జి.లక్ష్మీనారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.ఏ.కోరి ఆయనకు స్వాగతం పలికి క్యాంపస్ అభివృద్ధి, మౌలిక సదుపాయాల పురోగతి గురించి వివరాలు అందించారు. డాటా సెంటర్, పరిపాలనా భవనం, అకడమిక్ బ్లాకులు తదితర సౌకర్యాలను పరిశీలించి విశ్వవిద్యాలయం సాధించిన పురోగతిపై ఎంపీ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా బాక్స్ క్రికెట్ గ్రౌండ్, బస్ షెల్టర్ ఏర్పాటుకు ఎంపీ-లాడ్ నిధుల ద్వారా సహాయం అందించనున్నట్లు ప్రకటించారు. అలాగే కార్డియోవాస్కులార్ టెక్నాలజీ, సోలార్ టెక్నాలజీ, ఆప్టోమెట్రీ, జియాలజీ, హార్టికల్చర్ వంటి రంగాల్లో కొత్త కోర్సులు ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోరి రాష్ట్ర ప్రభుత్వ జోక్యం అవసరమైన పలు పెండింగ్ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. సరిహద్దు గోడ నిర్మాణం (7.50 కి.మీ లో 2.80 కి.మీ పెండింగ్) ఉందని, 24 ఎకరాల భూమి ఆక్రమణ సమస్య గా వివరించారు. తాగునీటి ప్రాజెక్టు పనులు ప్రారంభం కాని పరిస్థితి నెలకొందని, జంతలూరు-కొర్రపాడు గ్రామ రహదారి మార్పిడి అవసరం ఉందన్నారు, మహిళా భద్రత కోసం పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు వంటి అంశాలపై వినతిపత్రం అందజేశారు.

ఈవోపీఆర్డీగా ఏ.ఎస్.వెంకటరమణ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహల్ మండలం ఈవోపీఆర్డీగా ఏఎస్ వెంకటరమణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హీరేహాల్ మండలం హీరేహల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ ఆయన పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. అధికారులు, సిబ్బంది, కార్యదర్శులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. అనంతరం సిబ్బందితో సమావేశాన్ని ఈఓపీఆర్‌డీ ఏర్పాటు చేశారు. మండల అభివృద్ధికి ఇతర ఉద్యోగులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు

బడా కార్పొరేట్ విత్తన కంపెనీల లాభాల కోసమే విత్తన చట్టం

విశాలాంధ్ర-బెలుగుప్ప: బడా కార్పొరేట్ విత్తన కంపెనీల లాభాల కోసమే కేంద్ర ప్రభుత్వం "2025 విత్తన చట్టం" ముసాయిదా ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం స్థానిక సామాలి యూనియన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర విత్తన చట్టం ముసాయిదాపై సూచనలు, అభ్యంతరాలు, సలహాలు డిసెంబర్ 11వరకు పంపిచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం కోరిందని చెప్పారు. చట్టాన్ని పరిశీలిస్తే కార్పొరేట్ సంస్థలకు రైతుల నుండి వేలకోట్ల రూపాయలు లాభాలు కొల్లగొట్టేందుకే నూతన విత్తన చట్టం తీసుకు వస్తున్నట్లు స్పష్టమౌతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. 2004లో నాటి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన ముసాయిదా చట్టానికి 2010లో, 2019లో సవరణలు చేసినప్పటికీ నేటికి ఆమోదం పొందలేదని, తిరిగి 2025 విత్తన ముసాయిదా చట్టాన్ని తెచ్చారని చెప్పారు. ఈ ప్రతిపాదిత చట్టంలో కేంద్ర విత్తన కమిటీకి చైర్మెన్ సహా మరో 27 మందిని ఎన్నుకోవాలన్నారు. షెడ్యూల్ 1 పార్ట్ ఎ లో చూపిన నామినేట్ కమిటీలో మెజార్టీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్న వారి వారినే నియమిస్తారన్నారు. అలాగే సెక్షన్ 9 ప్రకారం రిజిస్ట్రేషన్ కమిటీ మరియు సబ్ కమిటీలు, సెక్షన్ 10 ప్రకారం వేసే రాష్ట్ర విత్తన కమిటీల ఎంపికలో ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వారినే ఎన్నుకుంటారన్నారు టాటా, బిర్లా, ఐటిసి లాంటి సంస్థలే కాక విదేశీ కార్పొరేట్ సంస్థలైన మోన్శాంటో,బేయర్, డూ-పాయింట్, సింజెంటా, కార్గిల్ సంస్థలు విత్తన రంగంపై పూర్తి పట్టు కలిగి ఉన్నాయన్నారు విత్తన ధరలను ఇష్టారీతిగా పెంచటం, నాణ్యత లేని విత్తనాలను, పాలినేషన్ తక్కువ ఉన్న విత్తనాలను రైతులకు అంటగట్టి లాభాలు సంపాదిస్తున్నారని, మరోవైపు కార్పొరేట్ సంస్థలు ఇప్పటికే రైతులను విత్తనాల నుండి మార్కెట్ వరకు ఏటా వేల కోట్లు దోచుకుంటున్నాయని, అందుకు అవకాశం లేకుండా నూతన విత్తన చట్టం ద్వారా రైతులకు రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

ప్రజలందరి భాగస్వామ్యంతో వారసత్వ కట్టడాల పరిరక్షణ చేయాలి

కలెక్టర్ ఓ.ఆనంద్

విశాలాంధ్ర-అనంతపురం : ప్రజలందరి భాగస్వామ్యంతో వారసత్వ కట్టడాల పరిరక్షణ చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు పురావస్తు ప్రదర్శనశాలలో పురావస్తు ప్రదర్శన శాలల శాఖ, ఇంటాక్, డిస్కవర్ అనంతపురము, లేడీస్ క్లబ్ మరియు ఇన్నర్ వీల్ లు సంయుక్తంగా ఏడు రోజుల పాటు నిర్వహించిన ప్రపంచ వారసత్వ వారోత్సవాలు-2025 ఘనంగా ముగియగా, కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ వారోత్సవాలను ఈనెల 19వ తేదీ నుంచి ఈరోజు వరకు రాష్ట్ర పురావస్తు ప్రదర్శన శాలల శాఖ, ఇంటాక్, డిస్కవర్ అనంతపురం, లేడీస్ క్లబ్ ఇన్నర్ వీల్ లు సంయుక్తంగా ఏడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఇంటాక్ సంస్థ, డిస్కవర్, లేడీస్ క్లబ్ ఇన్నర్ వీల్ లాంటి సంస్థలు వారసత్వ కట్టడాల పరిరక్షణకు ముందుకువచ్చి వాటిని కాపాడుకోవడమే కాక, వాటిని ప్రమోట్ చేసే బాధ్యతను తీసుకోవడం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నెలకొకమారు ఏదో ఒక చోట చేస్తుండాలని, అలాంటప్పుడే పిల్లలకు ప్రజలకు మన సంస్కృతి, వారసత్వం గురించి అవగాహన వస్తుందన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పురావస్తు ప్రదర్శన శాలల శాఖ సహాయ సంచాలకులు స్వామినాయక్, ఇంటాక్ రామకుమార్, డిస్కవర్ అనంతపురం అనిల్‌కుమార్, లేడిస్ క్లబ్ సెక్రటరీ పద్మ నారాయణ రెడ్డి, ఇన్నర్‌వీల్ క్లబ్ జయంతి, ఇంటాక్ కో కన్వీనర్ పిడతల కృష్ణమూర్తి, జిల్లా పర్యటకాధికారి జయకుమార్ బాబు, ఇంటాక్ సభ్యులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్ రియాజుద్దీన్ అహమ్మద్ పాల్గొన్నారు.

అరుణ్ ఐస్‌క్రీమ్ నుండి ఐస్‌క్రీమ్ డోనట్‌లు ప్రారంభం

విశాలాంధ్ర/అనంతపురం : ఈ సీజన్‌లో అరుణ్ ఐస్‌క్రీమ్స్, నిజమైన పాలు, క్రీమ్‌తో తయారు చేసిన ఐస్‌క్రీంల శ్రేణికి పేరుగాంచిన కాసాటా స్లైస్, ఐకోన్, ఐబార్, స్పైరల్, బైట్స్, బాల్ ఐస్‌క్రీం, ఐస్‌క్రీం శాండ్‌విచ్, పుష్‌ప్ కాటన్ క్యాండీ వంటి ఐకానిక్ ఉత్పత్తులతో పాటు, దాని ప్రియమైన విందుల శ్రేణికి కొత్త చేరికగా అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్‌ను పరిచయం చేసింది. ఈ తాజా ఆవిష్కరణ ఐస్‌క్రీమ్‌ల ప్రపంచానికి ఉత్సాహభరితమైన కొత్త మలుపును అందిస్తోంది. రిఫ్రెష్‌గా, ఉల్లాసభరితంగా, పూర్తిగా ఆస్వాదించదగినదాన్ని కోరుకునే వినియోగదారులను ఆకర్షించేందుకు రూపొందించిన ఈ చిన్న బైట్-సైజు ఆనందం సరదా, రుచికరమైన అనుభూతిని కలిపి అందిస్తుంది. అరుణ్ ఐస్‌క్రీమ్స్ నుండి ఇటీవలి ప్రయోగం అన్ని వయసుల వారిని ఆకర్షించే క్లాసిక్ ట్రీట్స్‌ను పునఃరూపకల్పన చేయడం మరియు కొత్త క్రాఫ్టింగ్ అనుభవాలను అందించడంలో నిబద్ధంగా ఉంది. దాని ధోరణి-ఆధారిత ఆవిష్కరణ మరియు స్థిరమైన నాణ్యతతో, ఈ బ్రాండ్ తరతరాల కుటుంబాలను సంతోషపరచడంలో మరియు యువ ప్రేక్షకులతో లోతుగా కనెక్ట్ అవ్వడంలో నిబద్ధతగా కొనసాగుతోంది.

అరటి రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : వైసీపీ నేతలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అరటి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర నష్టాలు, మద్దతు ధర లేకపోవడం వంటి సమస్యలపై కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, రైతులు, పార్టీ నాయకుల తో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. తలారి రంగయ్య మాట్లాడుతూ అరటి రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని, అరటి పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అరటిని కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారని, కొందరు పంటను రూపాయికే కిలో చొప్పున అమ్ముకోవాల్సి వస్తోందని, మరికొందరు పొలాల్లోనే వదిలేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి, మద్దతు ధర ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐ బోధనా విధానం.. మ్యాట్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : ఏఐ నూతన భోధన పద్ధతులను ప్రతి ఒక్కరు అలవరచుకోవాలని వీసీ ఆచార్య హెచ్. సుదర్శన్ రావు పేర్కొన్నారు. మంగళవారం జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజినీరింగ్ డాక్టర్ ఎ.పి.జే. అబ్దుల్ కలాం సెమినార్ హాలులో ఏఐ, ఆర్కేన్సి, మ్యాట్ ల్యాబ్ సంయుక్తంగా రూపొందించిన ల్యాబును ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు , రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపకులపతి మాట్లాడుతూ ఈ మ్యాట్ ల్యాబ్ తో విద్యార్థులు తాము చదువుతున్న సబ్జెక్టులపై ప్రాక్టికల్ అవగాహనను పెంచుకోవడమే కాకుండా, పరిశోధనల కోసం కూడా ఉపయోగించుకునే అవకాశం లభించనుందని తెలిపారు. ఆచార్య ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఈ ప్రోగ్రాం మొట్ట మొదటి సారిగా ఒక కంపెనీ పూర్తిగా బాగ స్వామ్యం వహించి సెమినార్ నిర్వహించడంపై అభినందన తెలిపారు.. మ్యాట్ ల్యాబ్ అనేది ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు మాత్రమే అనే అపోహ ఉంది కానీ నిజానికి మ్యాట్ ల్యాబ్ అనేది ఇంజినీరింగ్ విద్యార్థులు అందరికి ఉపయోగపడేదని అందరు ఇంజినీరింగ్ విద్యార్థులు తప్పకుండా నేర్చుకోవాలని సూచించారు. నేటి తరాల యువత మేధస్సు ను ప్రోత్సహించడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. కొత్త కొత్త ఆలోచనలతో వారి విజ్ఞానాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళే విధంగా ఉంటాయని తెలిపారు. అనంతర కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి మాట్లాడుతూ.. కళాశాలలకు ఒక తక్కువ ధరలో ఇవ్వగలిగితే విద్యార్థులకు, ఫ్యాకల్టీకి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆచార్య సి.శోభా బిందు, యూనివర్సిటీ డైరెక్టర్లు, కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, నరేష్ బాబు, ఉదయ్ కుమార్ ,చందన, జాహిద వసీం, సేల్స్ మేనేజర్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఆనంద్ ముఖోపధ్యాయ్ పాల్గొన్నారు.

యువతి ప్రాణాలు కాపాడిన ఎస్సై

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది మిద్దెపైకి ఎక్కి ఆత్మహత్యకు సిద్ధపడిన ఓ యువతిని నార్పల పోలీసులు రక్షించారు. కొద్ది గంటపాటు ఆమె హల్చల్ చేయడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు ఇబ్బంది పడటం జరిగింది. వెంటనే విషయం తెలుసుకున్న ట్రైనీ ఎస్ఐ గౌతమ్, ఆ యువతిని చాకచక్యంగా బుజ్జగించి, సురక్షితంగా కిందకి దించారు. సమయస్ఫూర్తితో మహిళకు సర్దిచెప్పి ఆమె కుటుంబ సభ్యు లను పిలిపించి అప్పగించారు. తగిన సమయంలో స్పందించి యువతి ప్రాణాలు కాపాడిన ఎస్సై గౌతం, హెడ్ కానిస్టేబుల్ దేవానంద పలువురు అభినందించారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

ఎమ్మెల్సీ వై. శివరామరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని ఎమ్మెల్సీ వై.శివరామ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన నివాస గృహంలో విలేకరులతో మాట్లాడుతూ మొక్కజొన్న, మినుమలు,శెనగలు, పత్తి, అరటి, మిర్చితో పాటు ఏ పంటలకూ గిట్టుబాటు ధరలను ప్రభుత్వం కల్పించలేదని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నకు రూ.2400 మద్దతు ధర ప్రకటించి నప్పటికీ, ఎక్కడ కొనుగోలు చేయడం లేదన్నారు. దళారులు రూ.1400 మించి చెల్లించక పోవడంతో పెట్టిన పెట్టుబడి రాక రైతులు చేసిన అప్పులను తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రచార కార్యక్రమాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నదని, 18 నెలల కూటమి పాలనలో 15 సార్లు పైగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా ప్రభుత్వం రైతులను ఒక్కసారికూడా ఆదుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా రైతు సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

టీడీపీ మండల కన్వీనర్‌గా గోరంట్ల మారుతీ నాయుడు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల టిడిపి కన్వీనర్ గా గోరంట్ల మారుతి నాయుడిని టిడిపి అధిష్టానం అధికారికంగా ఎంపిక చేశారు. మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మారుతినాయుడు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ విశేషలందించినందుకు గుర్తిస్తూ పార్టీ అధిష్టానం కన్వీనర్‌గా అధికారికంగా ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారాలోకేష్ కి,టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులుకి, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్‌కి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి, ఎంపీ అంబికాలక్ష్మీనారాయణకి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజలకు ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ఉండాలి

విశాలాంధ్ర-రాప్తాడు : ప్రజలపై మౌనగిరి శ్రీ ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ఉండాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు. హంపాపురం సమీపంలో దక్షిణ దేశంలోనే 39అడుగుల ఎత్తయిన ఏకశిలా విగ్రహం రూపంలో కొలువై ఉన్న శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, మండల ఇంఛార్జి ధర్మవరపు మురళీ, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. 8వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా హాజరైన వారికి నిర్వాహకులు, ఈశ్వరయ్య స్వామి, మధు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పరిటాల శ్రీరామ్‌తో కలసి స్వామివారికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అతిపెద్ద ఏకశిలా ఆంజనేయ స్వామి విగ్రహం రాప్తాడు మండలంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

సాగు పద్ధతులు మార్పు చేసుకోవాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మారుతున్న ఆహారపు అలవాటులకు అనుగుణంగా అన్నదాతల సాగు పద్ధతుల్లో మార్పు చేసుకోవాలని వ్యవసాయ అధికారి సాయికుమార్ అన్నారు. మండలంలోని ఉంతకల్లు గ్రామంలో ఆర్డిటి కాలనీలోని మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమం ఆయన మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు వాడకాన్ని తగ్గించి ప్రకృతి సాగు పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుందని తెలిపారు. పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి పశువులకు నీటి తొట్టెలు నిర్మాణం, గోకులాలకు పశుగ్రాసాల పెంపకం దానా పంపిణీ,, పశువుల ఆరోగ్య పరిశిక్షణకు అన్ని టీకాలు అందిస్తున్నామని తెలిపారు.

ఇంటింట ఫీవర్ సర్వే తనిఖీ..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు యాడికి అంబేద్కర్ కాలనీలో మంగళవారం ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం ల్యాబ్‌ను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ శిరీషకు ఫీల్డ్ నుంచి వచ్చిన ప్రతి ఒక్క స్లైడ్‌ను తప్పక పరీక్షించాలని, ఆరోగ్య కేంద్రానికి జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగీ,మలేరియా చికెన్ గునియా టైఫాయిడ్ కామెర్లకు సంబంధించి రక్తపరీక్ష చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో సచివాలయం ఏఎన్ఎం లక్ష్మి ఎమ్ఎల్‌హెచ్‌పి వరలక్ష్మి ఆశా కార్యకర్తలు నాగ సులోచన, సాదగ్ని పాల్గొన్నారు.

టీడీపీ మండల కన్వీనర్ ఎన్నిక

విశాలాంధ్ర-ఎల్లనూరు : ఎల్లనూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌గా సీనియర్ టీడీపీ నాయకులు దొడ్లో రామాంజినేయులును ఏకగ్రీవంగా ఎంపిక చేశామని పార్టీ అధికారికంగా ప్రకటించింది. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలోనే కొనసాగుతూ పార్టీ కోసం కష్టపడిన మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్, దొడ్లో శివయ్య వారసునిగా రాజకీయంలో కొనసాగుతున్న దొడ్లో రామాంజినేయులుకు కన్వీనర్‌గా అవకాశం ఇవ్వడంతో పార్టీ వారి కుటుంబాన్ని గుర్తించినట్టు అయ్యిందని టీడీపీ మండల మాజి కన్వీనర్లు సదాశివారెడ్డి, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర నాయుడు తెలిపారు. రామాంజినేయులు మాట్లాడుతూ మండలంలోని నాయకులను, కార్యకర్తలను, కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తమ కుటుంబంపై నమ్మకం ఉంచి నాకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణలకు, ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.

కాంగ్రెస్ కమిటీ బళ్లారి జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షురాలిగా అరుణ జ్యోతి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: బళ్లారి నగర జిల్లా ప్రచార కమిటీ కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వినయ్ కుమార్ సోరోకే అరుణజ్యోతి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మొదట బళ్లారి శ్రీనగర్‌లోని గణేష్ ఆలయం సమీపంలోని భత్రి నివాసి. ఎం.అరుణ జ్యోతి బళ్లారి నగర జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఆమె గత 5 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి మహిళా కార్యకర్తగా సేవలందిస్తున్నారు.

మారేంపల్లిలో రైతన్న మీ కోసం ..

విశాలాంధ్ర-కణేకల్లు: ప్రభుత్వ విప్, కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల పరిధిలోని మారేంపల్లి గ్రామంలో, వ్యవసాయ శాఖ అనుబంధ శాఖలు మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. రైతులు పెట్టుబడి తగ్గించుకుని, దిగుబడి ఆదాయం పెంచుకునే విధంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వ్యవసాయ శాఖ ఏఓ తెలియజేశారు. అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడతలో భాగంగా రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేయడం జరిగిందని టీడీపీ నాయకులు తెలిపారు.

రైతాంగ ప్రయోజనం కోసం ప్రణాళికలు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో ఉండబండ, కరకముక్కల గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి రైతుకు వ్యవసాయ రంగంలో మెలకులతో పాటు వారి అభివృద్ధికి కావలసిన పథకాలను పథకాలను తెలుసుకొని ప్రభుత్వాన్ని నివేదిస్తామని ప్రకృతి వ్యవసాయంలో ఉన్న లాభాలను రైతులకు వివరించారు. 90 శాతం సబ్సిడీపై డ్రిప్పు స్ప్రింక్లర్స్ ప్రభుత్వం మంజూరు చేసిందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విహెచ్ఎ మీనాక్షి మరియు చిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

యాడికిలో మట్కా బీటర్ అరెస్ట్

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రహదారిలో గల ఆంజనేయ స్వామి గుడి వద్ద రాజశేఖర్ అనే మట్కా బీటర్ ను మంగళవారం సాయంత్రం సీఐ ఈరన్న తన సిబ్బందితో వెళ్లి అరెస్ట్ చేశారు అతని వద్ద నుండి 8100 నగదు మట్కా చీటీలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఎవరైనా మట్కా వ్రాసిన పేకాట ఆడిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రాయదుర్గంలో సంగతన్ సృజన అభియాన్

విశాలాంధ్ర-గుమ్మగట్ట: రాయదుర్గం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌని ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సంగతన్ సృజన అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు, కర్ణాటక మాజీ మంత్రి పీ.టి. పరమేశ్వర నాయక్, షేక్ అల్లాబక్ష్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ హాజరయ్యారు. పార్టీని గ్రామ, వార్డు స్థాయిలో బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన రామాంజనేయులు, కరీం భాయ్, చంద్ర, మారుతి, విజయ్ భాస్కర్ తదితర పది మంది కొత్త కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీనియర్ నాయకులు జయన్న, వసంత, రఫీక్, బిలాల్, మంజు, యూత్ ప్రెసిడెంట్ అనిల్, జోసెఫ్ పాల్గొన్నారు.

రైతాంగ పథకాలపై ప్రచారం

విశాలాంధ్ర- పుట్లూరు: రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రైతన్నల కోసం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టిందని వ్యవసాయ సహాయ సంచాలకులు రవి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అరకటవేముల గ్రామంలో ఏడిఏ రవి రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలను సూచించారు. మండల ఏవో కాత్యాయని మాట్లాడుతూ రైతన్నల కోసం కార్యక్రమం ఈనెల 29వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతుల కోసం గ్రామ సభలు నిర్వహిస్తామని, రైతుల తప్పక గ్రామ సభలకు హాజరై సమస్యలని విన్నవించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు వీహెచ్ఎ రష్మిక, రైతులు పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని మహిళలు ఉచిత మహిళా టైలరింగ్ శిక్షణ, ఉపాధిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కె.వి. కిషోర్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో చెప్పారు. పట్టణంలోని పాత వాహిని థియేటర్ ప్రదేశంలో నిర్మించిన స్కందాన్షి కాంప్లెక్స్‌లో రూమ్ నెంబర్: 15 నందు రూరల్ ఆర్గనైజేషన్ పవర్టీ ఎరాడికేషన్, రోప్ సొసైటీ సహకారంతో, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఉచిత మహిళా టైలరింగ్ శిక్షణా, ఉపాధి కేంద్రం ఏర్పాటు చేశామని అన్ని రకాల డ్రెస్సులు, విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని స్కూల్స్‌కు సంబంధించిన యూనిఫార్మ్, షర్ట్స్, లెహంగాస్, లాంగ్ ఫ్రాగ్స్, బ్లౌజులు, కంప్యూటర్ డిజైన్ మగ్గం బ్లౌజులు, పంజాబీ డ్రెస్సులు యువకులకు సంబంధించిన ప్యాంటు షర్ట్స్ కుట్టబడును. మరిన్ని వివరాలకు ఎం.సుజాత, ట్రైనర్ 9550192109 ఫోన్ నెంబర్ను ఆసక్తి గల మహిళలు, యువతి, యువకులు సంప్రదించగలరని తెలిపారు.

దేశ సమైక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాలాంధ్ర-గుంతకల్లు: దేశ సమగ్రతకు, సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి అమోఘమని వక్తలు పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో యూనిటీ రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి అని కొనియాడారు. ఈ సందర్భంగా వందేమాతరం, జైహింద్ నినాదాలతో హోరెత్తించారు. భారత్ ను ఐక్యంగా ,శక్తివంతంగా నిలబెట్టడానికి బాధ్యత మన అందరిపైనా ఉందని చెప్పారు. దేశ సమైక్యతకు పటేల్ లాంటి మహనీయుల త్యాగాలు మరువలేనివి అన్నారు.ఆయన స్ఫూర్తి తో యువత దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు .సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశసమైక్యతకు, సమగ్రతకు ఆయన చేసిన కృషి అమోఘం అన్నారు. కార్యక్రమంలో ఎన్.సీ.సీ అధికారి లెఫ్టినెంట్ జి.ప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నాగార్జున, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా అంభ భవాని 24వార్షికోత్సవం

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణంలోని అంభ భవాని దేవాలయ 24వార్షికోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం పురోహితుడు మహాదేవయ్య అభిషేకాలు చేశారు. సాయంత్రం అమ్మవారికి మహిళలు లలిత సహస్ర నామవాళి కుంకుమ అర్చన గావించారు. అమ్మవారిని పల్లకి లో ఉంచి ప్రాకరోత్సవం మహిళలచే గావించారు. ఈ సేవ లో దీపాలు చేత బూని పాల్గొన్నారు. అమ్మవారికి పడి పూజ (మెట్ల పూజ)చేశారు. భావసారా అంభ భవాని సేవ దళ్ అధ్యక్షులు ముకుంద రావు పర్యవేక్షణ లో కార్యక్రమం నిర్వహించారు. భావసారా క్షత్రియ సమాజ్ సభ్యులు, భవాని మాల దారులు, కాలనీవాసులు పాల్గొన్నారు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 26, నవంబరు 2025

రాజ్యాంగ ప్రస్తావనను సామూహికంగా చదవండి...

కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పుట్టపర్తి: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 26 ఉదయం 11.30 గంటలకు అన్ని కార్యాలయాలలో రాజ్యాంగ ప్రస్తావన ను సామూహికంగా చదవాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.సంవిధాన దినోత్సవాన్ని ప్రతి ప్రభుత్వ శాఖ, కార్యాలయం, సంస్థలో తగిన గౌరవంతో నిర్వహించాలని, రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యమైందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సామూహిక పఠనాన్ని నిర్వహించాలనే ఆదేశాలను జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని పోలీస్ శాఖ, అన్ని జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితర శాఖలు తమ తమ పరిధిలోని అధికారులతో కలిసి ఈ సామూహిక పఠన కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా సూచించారు. అందరు అధికారులు తమ పరిధిలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి, దాని గురించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

త్వరలో గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం : మంత్రి సవిత

విశాలాంధ్ర-గోరంట్ల: త్వరలో కుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని, అనుమతులు రాగానే ఆ రిజర్వాయర్ పనులు ప్రారంభించి, గోరంట్లకు సాగు, తాగునీరందివ్వనున్నామని రాష్ట్ర బీసీ చేనేత శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అన్నదాతలకు మేలు కలిగేలా రైతన్నా మీకోసం కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే పంచసూత్రాల విధానాలపై రైతులకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించనున్నామన్నారు. సమయం, సందర్భం లేకుండా జగన్‌రెడ్డి చిల్లర రాజకీయా లకు పాల్పడుతున్నారంటూ మండిపడ్డారు. గుమ్మయ్య గారి పల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఇటీవలే అన్నదాత సుఖీభవ పథకం కింద 46.85 లక్షల మంది రైతులకు రెండు విడతల్లో రూ.3,135 కోట్లు జమ చేశామన్నారు. గుడిపల్లి రిజర్వాయర్ రిజర్వాయర్ నిర్మాణంపై ఇప్పటికే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, హెచ్ఎన్ఎస్ఎస్ కుడి కాలువ ద్వారా గుడిపల్లి రిజర్వాయర్‌కు నీరు తీసుకొచ్చి చిలమత్తురు, గోరంట్లకు నీరందిస్తామన్నారు. గోరంట్ల మండలానికి కొత్తగా రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

కదిరి-సిరిగారిపల్లి బస్సు సర్వీసు ప్రారంభం

నెరవేర్చిన మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: సిరిగారిపల్లి గ్రామ ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న ప్రజా రవాణా సౌకర్యం నేడు సాకారమైంది. కదిరి -సిరిగారిపల్లి మధ్య బస్సు సర్వీసును మంగళవారం ఉదయం అధికారికంగా ప్రారంభించారు. రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు ఇది ఎంతో ఆనందాన్ని కలిగించింది. కొద్ది రోజుల క్రితం రాకపోకల సమస్యలను సిరిగారిపల్లి గ్రామ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి తెలియజేయగా, మంత్రి వెంటనే స్పందించి కదిరి ఆర్టీసీ డిపో అధికారులతో చర్చించి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ బస్సు సర్వీసు మొదలవడం వల్ల, విద్యార్థులకు ఉద్యోగులకు, వృద్ధులకు, మహిళలకు రవాణా కష్టాలు తీరాయి. గ్రామ అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుందని స్థానికులు తెలిపారు. బస్సు మొదటిసారి ఊరిలోకి రాగానే గ్రామస్తులు ఆనందంతో బస్సు డ్రైవర్, కండక్టర్‌లకు శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటా చెత్త సేకరణకు ఎలక్ట్రానిక్ ఆటోలు

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలో ఇంటి నుండి నేరుగా చెత్తను సేకరించి తరలించేందుకు ఎలక్ట్రానిక్ ఆటోలు ఎంతగానో ఉపయోగపడుతుందని మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి 9 ఆటోలు టెండర్ ప్రక్రియ ద్వారా యూలర్ కంపెనీ నుండి 3 ఆటోలు మున్సిపల్ కార్యానికి వచ్చాయి. వీటిని మున్సిపల్ చైర్‌పర్సన్ డీఈ. రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్యలు పరిశీలించారు. వాటి పనితీరు గురించి కంపెనీ వారితో అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా హైడ్రాలిక్ ద్వారా ఈ ఆటోలు అధునాతనంగా తయారు చేయడం జరిగిందని తడి చెత్త పొడి చెత్తు వేరువేరుగా సేకరించి దాన్ని డంప్ యార్డుకు వేర్వేరుగా అందించడం జరుగుతుందన్నారు. ఒక ఆటో ఖరీదు 11 లక్షల కాగా, ఇంకా ఆరు ఆటోలు రానున్నాయని, పట్టణంలో 43 సచివాలయాలకు, 43 ఎలక్ట్రానిక్ ఆటోలు తెప్పించే ప్రయత్నంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఉన్నట్లు చైర్పర్సన్, కమిషనర్లు తెలిపారు.

ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జి బి.కృష్ణవేణిపై వేటు

సర్వీస్ నుంచి తొలగించాలని హైకోర్టు ఆదేశాలు..

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జి బి.కృష్ణవేణి (ప్రస్తుతం సస్పెండ్‌లో ఉన్నారు) తొలగిస్తూ న్యాయశాఖ ఈనెల 24న ఉత్తర్వులను జారీ చేసింది. వీరు మూడు సంవత్సరాలుగా ధర్మారం కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా ఉన్నప్పుడు ఎన్నో ఆరోపణల విషయంలో, అప్పటి జిల్లా జడ్జికి ఫిర్యాదులు పోయాయి. తీర్పులు రాయకపోవడం, ఉత్తర్వులపై సంతకాలు చేయడంలో విఫలం కావడం, సిబ్బందికి కొన్ని పనులు అప్పగించడం తదితర ఆరోపణలపై కృష్ణవేణి పై కలవు. అంతేకాకుండా ధర్మవరం బార్ అసోసియేషన్ జడ్జి కృష్ణవేణిపై కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. మొత్తం 12 అభియోగాలు నమోదు కావడంతో విచారణ కొన్ని రుజువు కాగా మరికొన్ని నిరూపణ కాలేకపోయాయి.

రుజువైన అభియోగాలు నిజమేనని విచారణ నివేదికలో పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఆమెని సర్వీసు నుంచి తొలగించాలని సిఫార్సు చేయడం జరిగింది. దీంతో జడ్జి కృష్ణవేణి తక్షణమే సర్వీసు నుంచి తొలగిస్తున్నట్లు న్యాయశాఖ కార్యదర్శి ఉత్తర్వులను జారీ చేశారు. అప్పట్లో న్యాయవాదులు ఫిర్యాదు చేసిన వాటికి నేడు కోర్టు ద్వారా న్యాయం జరిగిందని ధర్మవరం న్యాయవాదులు తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళ హింస నిర్మూలన దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సీనియర్ సివిల్ కోర్టులో, సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళలపై హింస నిర్మూలనకు అంతర్జాతీయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న హింస వేధింపుల నివారణకు అనేక చట్టాలు ఉన్నాయని తద్వారా నేరం చేసిన వారు ఖచ్చితంగా శిక్షింపబడుదురు అని తెలిపారు. మహిళలు బాలికలపై జరిగే దాడులు లైంగిక వేధింపులు ఇంట్లో తదుపరి బయట జరుగుతున్న ప్రతి హింస చర్యను నివారించాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ హరీష్, న్యాయవాదులు బాలసుందరి, సుమలత తో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మల తయారీ సమయంలో పేలుడు

ఇద్దరికి గాయాలు.. ధర్మవరంలో విషాదం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు సాయిబాబా గుడి దగ్గర గల రాజస్థాన్‌కి చెందిన బొమ్మల తయారీ కొట్టు వారు కొన్ని నెలలుగా అక్కడే జీవనం చేస్తూ, తమ వృత్తిని కొనసాగిస్తున్నారు. దినచర్యలో బొమ్మలకు తయారీలో వాడే పెయింటింగ్ డబ్బాను, తెలియక అక్కడే ఉండే చెత్తతో పాటు నిప్పు పెట్టి అంటిస్తుండగా పెద్ద శబ్దంతో పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో కమలేష్ తండ్రి, అక్కడే దగ్గర్లో ఉన్న అశోక్ కుమార్ రెడ్డి అనే ఇరువురికి గాయాలయ్యాయి. ఇందులో కమలేష్ చెయ్యి వేళ్ళు పూర్తిగా తొలగిపోయాయి. స్థానికులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పొట్టకూటి కోసం వచ్చిన ఈ పేదలకు ఈ ప్రమాదం రావడం పట్ల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

పార్టీ అభివృద్ధికి కలసికట్టుగా పనిచేయండి..

వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషిచేసి జరిగే స్థానిక ఎన్నికలతో పాటు 2029 ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసే విధంగా కృషి చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని చోళసముద్రం గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షురాలు వెంకటరత్నమ్మ నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశంకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం "పలువురు సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతు రానున్న స్థానిక ఎన్నికల్లో అందరు -కలిసికట్టుగా పనిచేసి పార్టి తరుపున నిలబడిన వ్యక్తులను గెలుపించు కోవాలని సూచించారు. మీరందరు సమన్వయంతో పనిచేయా లని, పార్టి అభివృద్ధికి కృషి చేయాలని, కష్టపడిన వారికి ప్రాధాన్యత వుంటుందని హామీ ఇచ్చారు. జడ్పిటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచ్ నందిని. ఎంపిటీసీ సభ్యులు అశ్వత్తప్ప, ఆదినారాయణతో పాటు నాయకులు నారాయణ స్వామి. తిప్పన్న, మంజునాథ్, జగన్మోహన్రెడ్డి, నరసింహారెడ్డి, శంకర్రెడ్డి, బాలు, లక్ష్మినారాయణరెడ్డి, గోపాల్రెడ్డి, ఎర్రపరెడ్డి, శీన, మోహన్, నాగరాజు, అంజి, రాము, అనిల్ కుమార్, క్రిష్టప్ప, నరేష్, అశోక్, శ్రీనివాసులు, మంజు ఉన్నారు..

అంతర్జాతీయ చెస్ టోర్నీలో మెరసిన చిన్నారి సహ్నద్..

విశాలాంధ్ర-ధర్మవరం: అంతర్జాతీయ స్థాయి చెస్ టోర్నమెంటులో బిఎస్కే ప్రొఫెషనల్ చెస్ అకాడమీ క్రీడాకారుడు 12 సంవత్సరాల చిన్నారి ఎంపీ.శహాద్ రాణించాడిని బిఎస్‌కేహెచ్ఎస్ అకాడమీ చీఫ్ ఫోర్స్ ఎస్.ఆదిరత్న కుమార్ తెలిపారు. విజయవాడ లో ఈ నెల 22 నుండి 24 వరకు జరిగిన అంతర్జాతీయ చెస్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఎకోరిన్ అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో 595 క్రీడాకారులు పాల్గొన్నారని, ఈ టోర్నమెంట్లో ధర్మవరంలో గల బి ఎస్ కే.ప్రొఫెషనల్ చెస్ అకాడమీ క్రీడాకారుడైన ఎంపీ సహ్నద్ 1800 బిలో రేటింగ్ టోర్నమెంట్లో 9రౌండ్లకు గాను 8రౌండ్స్ నెగ్గి ఛాంపియన్షిప్ టైటిల్ నెగ్గడంతో పాటు తన రేటింగులో 65 ఫైడ్ రేటింగ్ పాయింట్స్‌ని మెరుగుపరుచుకొని 1775 చేరు కున్నాడని తెలిపారు. ఆ చిన్నారిని అభినందించాడు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శివానగర్లో గల బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఈనెల 26వ తేదీ బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు కరెస్పాండెంట్, హెడ్మాస్టర్ సివి శేషు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ సత్య హాస్పిటల్ వారు ఈ ఉచిత మెగా వైద్య శిబిరవ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ శిబిరంలో కంటి సమస్యలు, దంత సమస్యలు, చిన్న పిల్లల సమస్యలను డాక్టర్ విక్రాంత్ డాక్టర్ నాగరాజు డాక్టర్ మనోజ్ వారి వైద్య బృందం వైద్య చికిత్సలను అందిస్తారని తెలిపారు. శివానగర్‌లోని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-తలుపుల : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుష్పగిరి ఆసుపత్రి ద్వారా కంటి పరీక్షలు చేశారు. ట్రస్టు చైర్ పర్సన్ మన్సూర్ మాట్లాడుతూ వయసు పైబడే కొద్దీ కొందరిలో కంటిచూపు తగ్గుతుందని వారు కంటి పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెలుతూ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రహించి ఉచితంగా కంటి పరీక్షలు మరియు ఆపరేషన్లు చేయిస్తున్నామని తెలియపరిచారు. ఈరోజు 109 మంది కంటి పరీక్షలకు వచ్చారని అందులో 34 మందికి ఆపరేషన్ల కోసం కడప పుష్పగిరి ఆసుపత్రికి పంపామని, 50 మందికి అద్దాలు కూడా అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి అశ్రిత, పుష్పగిరి ఆసుపత్రి వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్టర్‌గా దామోదర్

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మంగళవారం నూతన సబ్ రిజిస్టర్‌గా దామోదర్ బాధ్యతలు స్వీకరణ చేశారు, ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా అవుకు సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చానన్నారు. ప్రజలకు చిత్తశుద్ధితో సేవలందిస్తానని వెల్లడించారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: సకాలంలో ఇంటి బకాయి పన్నులు చెల్లించాలని ఈఓపీఆర్డీ అంజనప్ప, పంచాయతీ కార్యదర్శి శంకరు తెలిపారు. ఓడిసి గ్రామ సచివాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణ పంచాయతీ పరిధిలో ఉన్న 2024- 25 ఇంటి బకాయి బిల్లులు, 2025-26 వార్షిక ఏడాది ఇంటి పన్నులను లబ్ధిదారులు తప్పక చెల్లించాలన్నారు. ఇంటి బిల్లుల చెల్లింపును లబ్ధిదారుల ఆధార్, ఫోన్ నెంబర్లతో అనుసంధానం చేసున్నట్లు చెప్పారు.

లబ్ధిదారులకు పెండింగ్ బకాయిలు రూ.1.40 లక్షలు పంపిణీ

విశాలాంధ్ర - అగళి : 2014 నుండి 2019వరకు గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన వివిధ పనులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు 21 శాతం కింద విత్ హెల్డ్ డబ్బులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.వెండర్ అకౌంట్ నుంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అకౌంటుకు బదిలీ చేసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఖాతా నుండి లబ్ధిదారులకు దాదాపుగా రూ.1.40 లక్షలను జిల్లా పరిషత్ సభ్యులు ఉమేష్, మండల కన్వీనర్ శ్రీ తిప్పేస్వామి, మండల అభివృద్ధి అధికారి గంగాధర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ నిధులు 2014 నుండి 2019వరకు చేసిన పనులకు ఈ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎపిఓ మంజునాథ్ తెలిపారు.అప్పుడు లబ్ధిదారులు ఎవరనేది తెలియక వెండర్ అకౌంట్ కు బదిలీ చేసామని అమౌంట్ అలాగే ఉంచి ఆ వెండర్‌ల అకౌంట్ నుండి ఎంపీడీవో అకౌంట్ కు బదిలీ చేసి ఎంపీడీవో ఖాతా నుండి నేరుగా లబ్ధిదారులకు చెక్‌లను పంపిణీ చేసినట్లు ఎపిఓ మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఈఓ రాజేంద్ర ప్రసాద్ అదనపు కార్యక్రమాధికారి మంజునాథ్ టెక్నికల్ అసిస్టెంట్లు దేవగిరి, రమేష్ ,ఈరన్న సంబంధిత లబ్ధిదారులు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బాల బాలికలు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర స్థాయిలో ఈనెల 26 తేదీ నుండి 28 తేదీ వరకు విజయవాడ నగరంలో జరిగే 69 వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ అండర్ బి19 ఇంటర్ డిస్టిక్స్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ బాల బాలికల జట్లలో బాలుర విభాగంలో ధర్మవరం పట్టణానికి చెందిన విజయ్ తరుణ్, సాయికుమార్, బాలికల విభాగంలో యశస్విని, అలేఖ్య ధర్మవరం పట్టణానికి చెందిన 4 మంది మంది బాస్కెట్‌బాల్ క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలిపారు. అక్టోబర్‌లో అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్‌లో వీరు ప్రతిభ చూపి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపికయ్యారు అని తెలిపారు. వీరి ఎంపిక పట్ల, ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డితో పాటు ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఎంపికైన ఈ క్రీడాకారులు మంగళవారం బయలుదేరి విజయవాడకు వెళ్లారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని గుడ్డుగురికి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి మంగళవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మాజీ ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి మరియు కర్ణాటక తుమకూరు జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు జి.జె రాజన్న,వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ సర్పంచ్‌గా ఎన్నికై ప్రజలకు పంచాయతీ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. కృష్ణారెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని అభివర్ణించారు. వీరి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

చిరుధాన్యాల పంటలతో లాభం

విశాలాంధ్ర-లేపాక్షి: రైతన్నలు ఎప్పటికప్పుడు వ్యవసాయం మెలకువలతో పంటలు సాగు చేయాలని టిడిపి రాజకీయ సమన్వయకర్త శ్రీనివాసరావు రైతన్నలకు సూచించారు. మంగళవారం మధ్యాహ్నం గలిబిపల్లి గ్రామంలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రైతును పంటల సాగుపై అడిగి తెలుసుకున్నారు. అధికారులతో శ్రీనివాసరావు మండల కన్వీనర్ అభిలాష్ వ్యవసాయ మండల అధికారి శ్రీలతతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. చిరుధాన్యాలతో డిమాండ్ పెరిగిందని రైతులు ఒకే పంటలు సాగు చేయకుండా రాగులు సజ్జలు కొర్రలు జొన్నలు తదితర పంటల సాగుతో రైతన్నకు లాభదాయకంగా ఉంటుందని ప్రభుత్వం ద్వారా అందే ప్రతి ఒక్క పథకాన్ని రైతులకు అందే విధంగా చూస్తామని పేర్కొన్నారు.

నైతిక విలువలతో కూడిన విద్య అవసరం

విశాలాంధ్ర-ధర్మవరం: నైతిక విలువలతో కూడిన విద్య భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ నారాయణమూర్తి, అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ తెలిపారు. పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్య అన్న అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ పోటీ అంశాల్లో పాల్గొన్నప్పుడే మంచి విలువలతో కూడిన విద్య లభిస్తుందని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలో 8వ, 9వ తరగతి విద్యార్థులు పాల్గొనగా ఏం.నాగప్రనీత, ప్రథమ పి. కళ్యాణి, ద్వితీయ కె.ఉషశ్రీ తృతీయ బహుమతులను గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం మానవతా సంస్థ వారు సర్టిఫికెట్ జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్, మానవతా సంస్థ ఉపాధ్యక్షులు మంజునాథ్ డైరెక్టర్ రామకృష్ణ, మనోహర్ గుప్తా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE DHARMAVARAM

E.P. NO. 08/2025 O.S. 10/2022

Between:

Tallam Narayana Murthy ... Petitioner/D.Hr.

v/s

K. Siva Parvathi and others ... Respondents/J.Dr.

NOTICE TO THE RESPONDENT NO.3/J.Dr.3

Respondent 3 K. Aruna Kumari @ Pujari Aruna Kumari, Daughter of Late Koppala Narayana Swamy, Wife of Pujari Subramanyam, Business, Resident of D.No. 14/358, S.B.I. Colony, P.R.T. Street, Dharmavaram.

పై నెంబరు పిటిషన్ / EPలో 3వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 18-12-2025 వ తేదిన ఉదయం గం॥10-30ని॥లకు వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు స్వతహాగా కాని, లేక వకీలు ద్వారా కాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల పై కేసు మీకు పరోక్షములో తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది :- 18-12-2025

ఇట్లు
డి.ఎల్.ఎన్. మూర్తి,
న్యాయవాది, 18-621,
దర్గా వీధి,
ధర్మవరం. 515671

సిద్దేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన హేమావతి ఎంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు మంగళవారం ఈవో నరసింహ మూర్తి ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. హుండీ లెక్కింపులో లక్షల 3,29,922 రూపాయలు దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుపై మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులం, వార్డు సభ్యులకు ప్రత్యక్ష అవగాహన సదస్సు నిర్వహించారు. ఈఓపీఆర్డీ అంజనప్ప మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధి, పారిశుద్యం, తదితరు అంశాలపై గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులకు మూడు రోజుల పాటు ఈ ప్రత్యేక శిక్షణలు ఉంటాయన్నారు. సమావేశానికి ఎంపీడీఓ శివరాం ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శంకరు, సర్పంచులు గోవిందు, హాజరయ్యారు.

పంచసూత్రాలతో రైతులకు ఆర్థిక భద్రత

విశాలాంధ్ర-గాండ్లపెంట: రైతన్న మీకోసం వారోత్సవాలు భాగంగా కురుమామిడి, చామలగొంది గ్రామాల్లో మంగళవారం రైతుల ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సందేశ పత్రాన్ని రైతులకు అందించడం, ఏపీఏఐఎంఎస్ రైతు యాప్ను రైతుల మొబైల్లలో స్థాపించడం చేశారు. అలాగే రైతన్న ఐదు సూత్రాలు అయిన 1. నీటి భద్రత 2. డిమాండ్ ఆధారిత వ్యవసాయం3. వ్యవసాయ సాంకేతికత 4.ఆహార ప్రాసెసింగ్ 5. ప్రభుత్వ పాత్ర గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది,కురుమామిడి పంచాయతీ గ్రామ అధ్యక్షుడు లోకేష్,చామలగొంది సర్పంచ్ శివప్ప నాయుడు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

సాగుపై మెళకువలు పాటించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పంటలు సాగు చేసే రైతులు తగిన మెలకువలు పాటించాలని. వ్యవసాయ అధికారి సతీష్ బాబు, తెలిపారు. కొత్తచెరువులోని రైతన్న మీకోసం ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం రైతులతో కలిసి కరపత్రాలను ప్రదర్శించారు. పంటలు సాగు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెగుళ్లు వచ్చినప్పుడు ఎలాంటి మందులు పిచికారి చేయాలి వివరించారు. రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు తెలియజేశారు. అనంతరం ఇంటింటా తిరిగి రైతులు వివరాలను యాప్‌లో పొందుపరిచారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు హరిప్రసాద్, టీడిపి నాయకులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పంచాయతీల సుస్థిరాభివృద్ధిపై శిక్షణ

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్పంచులు, ఉప సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఎంపిడివో పార్థసారథి ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. గ్రామాలలో పచ్చదనం పెంపు, పరిశుభ్రత చర్యలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ వంటి అంశాలపై మార్గదర్శకాలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ ఈటె రాము, డిప్యూటీ ఎంపిడివో మాధవరెడ్డి, గ్రామ పంచాయతీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్పంచులకు పర్యావరణ పరిరక్షణపై శిక్షణ

విశాలాంధ్ర-గుడిబండ : మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు పర్యావరణ పరిరక్షణపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఎంపీడీవో కేశవరెడ్డి పేర్కొన్నారు. తడి-పొడి చెత్త వేరు చేయడం ఇంటి వద్ద కాంపోస్ట్ తయారీ గ్రేవాటర్ వినియోగం శిక్షణ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, ఏపీవో జగదీష్, పంచాయతీ కార్యదర్శి లు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

రజనీ ట్రస్ట్ సేవలు అమూల్యమైనవి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రజిని ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ సేవలు అమూల్యమైనవని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ తెలిపారు. మంగళ వారం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త బంధం రజనీ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి తిపేంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అన్నదానం బ్రహ్మస్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదాన ముఖ్యమని వారు తెలిపారు. దాదాపు 70 మందికి సూపర్డెంట్ చేతుల మీదుగా అల్పాహారాన్ని పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తదుపరి రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ పట్టణానికి చెందిన చిప్పల చంద్రశేఖర్, అనిత, కుమారుడు చిప్పల యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించామని దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కేతా లోకేష్, చంద్రశేఖర్ రెడ్డి, దాదు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 26, నవంబరు 2025

హుందాగా మాట్లాడటం నేర్చుకోండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతున్న వ్యంగంగా మాట్లాడుతూ ఏక వచనంతో ప్రజాప్రతినిధులను తూలనాడటం మానుకోవాలని వైసిపి నేతలకు టిడిపి బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ శ్రీరాములు సలహా ఇచ్చారు. స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులపై మండల టిడిపి కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, జడ్పీటీసీ పద్మావతి, బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు అమరా రామ్మోహన్ చౌదరి, వెంకటేశులు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. శ్రీరాములు మాట్లాడుతూ, "వ్యంగ్య వ్యాఖ్యలు, ఏకవచన సంభాషణలు మానుకుని హుందాగా మాట్లాడాలి" అని మాజీ ఎంపీ తలారి రంగయ్యకు సూచించారు. 2019–24లో స్థానిక అభివృద్ధి పట్టించుకోని వారు ఇప్పుడు విమర్శలకు దిగడం తగదని అన్నారు. మండలంలో బీటీపీ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని, పెద్ద యంత్రాలతో చెరువుకు నీరు వచ్చేలా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. వేపులపర్తి–పోలేపల్లి రోడ్డు, కన్నెపల్లి బ్రిడ్జి, సీసీ రోడ్లు సహా 3 కోట్ల రూపాయల పనులు పూర్తయ్యాయని తెలిపారు. రామ్మోహన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే స్వంత నిధులతో పాఠశాలలు, డెస్కులు, ఉచిత కోచింగ్, మహిళల శిక్షణ కేంద్రాలు, విగ్రహాల ఏర్పాటు సేవా కార్యక్రమాలు చేస్తుంటే అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. జడ్పీటీసీ పద్మావతి మాట్లాడుతూ విమర్శలు చేయకుండా అభివృద్ధిని గుర్తించాలని కోరారు.

లింగ వివక్షను రూపుమాపండి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: లింగవివక్ష ఆధారిత వివక్షను నిర్మూలించడం, లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నెలపాటు జాతీయ ప్రచారం ప్రారంభమైందని జాయింట్ కలెక్టర్. సోమవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులతో కలిసి 'జెండర్ అవేర్‌నెస్ పోస్టర్ల'ను ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ ప్రచారాన్ని పంచాయతీ రాజ్ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, డిఆర్డిఏ సంయుక్తంగా సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. సమాజంలో మహిళల స్థానం బలోపేతం చేయడం, వివక్షను తగ్గించడం, సమాన హక్కులు, సమాన అవకాశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమపు ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. నెలపాటు ఈ జాతీయ ప్రచారాన్ని నాలుగు థీమ్ వారాలుగా విభజించినట్లు వివరించారు. 1వ వారం మహిళల ఆర్థిక శక్తివంతత మహిళల ఆర్థిక పాత్రపై అవగాహన,స్వయం ఉపాధి, ఎస్‌హెచ్‌జిలు, నైపుణ్యాభివృద్ధి, చిన్న వ్యాపారాల్లో వృద్ధి,మహిళల ఆర్థిక స్వావలంబనకు సంబంధించిన ప్రభుత్వ పథకాల ప్రచారం చేయాలన్నారు.2వ వారం పురుషులు–మహిళలకు సమాన వనరులు,విద్య, ఆరోగ్యం, ఉద్యోగాలు, ఆస్తి, ప్రభుత్వ సేవల్లో సమాన అవకాశాలు,వనరుల పంపిణీ, అవకాశాల ప్రాప్తిలో వివక్ష నిర్మూలన,సమాన హక్కులపై చట్టాల అవగాహన కల్పించాలన్నారు.3వ వారం: మహిళలు, బాలికల భద్రత స్వేచ్ఛాయుత ప్రయాణం,భయరహిత వాతావరణం సృష్టించడం, పబ్లిక్ ప్రదేశాలు, రవాణా వ్యవస్థల్లో భద్రతా చర్యల బలోపేతం, విద్యాసంస్థలు, ఉద్యోగాలకు బాలికలు స్వేచ్ఛగా వెళ్లేలా అనుకూల వాతావరణం కల్పించాలన్నారు. 4వ వారం చెల్లింపు లేని గృహపనులపై అవగాహన, మహిళలపై అధికమవుతున్న అన్పెడ్ కేర్ వర్క్ గుర్తింపు,ఈ పనులకు సామాజిక విలువ పెంపు,గృహపనుల్లో పురుషుల భాగస్వామ్యంపై ప్రచారం, చర్చలు, వర్క్‌షాప్‌లు. నిర్వహించాలని జేసి సూచించారు. జాతీయ ప్రచారం ద్వారా లింగ సమానత్వం, మహిళా భద్రత, స్వావలంబన, న్యాయం, గౌరవం వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయా లన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నర్సయ్య, డీఈవో క్రిష్టప్ప, ఐసిడిఎస్ సీడీపీఓ గాయత్రి, డిఆర్డిఏ ఏపీఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నాంది...

విశాలాంధ్ర-గోరంట్ల: కూటమి ప్రభుత్వ లక్ష్యం మేరకు మంత్రి సవితమ్మ ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేయించుకుంటూ గ్రామాలు, పట్టణాల్లో మారుమూల వీధులు సైతం సిమెంట్ రోడ్లుగా మార్చేలా పనులు ప్రారంభిస్తూ తనదైన నాయకత్వాన్ని నిరూపించుకుంటున్నారు., మంత్రి సవితమ్మ. ఈ మేరకు మంగళవారం గోరంటలోని గుమ్మయగారి పల్లి, పట్టణంలోని వినాయక నగర్ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

అశేష జనవాహిని మధ్య మంత్రి సవితమ్మ వినాయక నగర్ చేరుకోగానే స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణుల మధ్య టిడిపి నేత, కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో మంత్రికి డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లతో ఘన స్వాగతం పలికారు. శాలువాతో మంత్రిని సన్మానించారు. గోరంట్ల పట్టణంలోని గుమ్మయగారిపల్లిలో రూ, 13 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జువెలరీ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో వినాయక నగర్ లో 10 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణ భూమి పూజ పనులకు మంత్రి హాజరై ప్రారంభించారు. మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు వినాయక నగర్లో ప్రారంభిస్తున్న సిమెంట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ఎక్కడ తగ్గకుండా పాటిస్తామని దీర్ఘకాలిక రోడ్ల మన్నికే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల విద్యాధరణి, మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, మేజర్ పంచాయితీ సర్పంచ్ సరోజ నాగేనాయక్,ఉమర్ ఖాన్ పాల్గొన్నారు.

మహిళలు, బాలికలపై హింసను నివారించాలి

-సి.డి.పి.ఓ ఉమా శంకరమ్మ

విశాలాంధ్ర-రాప్తాడు: మహిళలపై, బాలికలపై హింసను నివారించినపుడే సమాజాభివృద్ధి సాధ్యమని సి.డి.పి.ఓ ఉమా శంకరమ్మ అన్నారు. ఐసీడీఎస్, మిషన్ శక్తి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో నినాదంతో అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినంలో భాగంగా రాప్తాడు కేజీబీవీలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్న, స్పెషల్ ఆఫీసర్ ముత్యాలమ్మ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ హింస అంటే కుటుంబ హింసనా, సమాజ హింసనా అని వివరించారు. సమాజ హింస అయితే ఆత్మ రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ మెళకువలను నేర్చుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1098, 181, 100 హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేసే అవకాశం ఉంటే విద్యార్థినులు వారి తల్లిదండ్రులకు వాటి వల్ల భవిష్యత్తులో జరిగే నష్టాలు, పరిణామాలపై చైతన్యవంతం చేయాలన్నారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఈనెల 15వ తేదీ వరకు జిల్లాలోని అన్ని కేజీబీవీలలో కూడా నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి ప్రొటెక్షన్ ఆఫీసర్లు వెంకటేశ్వరి, చంద్రకళ, మిషన్ శక్తి వన్ స్టాప్ సెంటర్ పారామెడికల్ రాజ్యలక్ష్మి, కేస్ వర్కర్ మంజుల, కౌన్సిలర్ సంధ్య, చైల్డ్ హెల్ప్‌లైన్ కేస్ వర్కర్ సుహాసిని, కేజీబీవీ ఎస్ఓ ముత్యాలమ్మ, అంగన్వాడీ వర్కర్లు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభ కనబరచిన వైష్ణవికి సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం చిన్న హెూతురు ప్రభుత్వ హైస్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న వైష్ణవి రాష్ట్రస్థాయి అండర్ 19 రగ్బీ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచడంతో మంగళవారం పాఠశాల ఆవరణలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రతిభ కనబరిచిన వైష్ణవి తో పాటు ఆడపిల్ల అయినప్పటికీ క్రీడలను ప్రోత్సహిస్తున్న వైష్ణవి తల్లి చిట్టెమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పిడీ ప్రభాకర్ మాట్లాడుతూ అండర్ 19 రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 23, 24 తేదీలలో కర్నూల్ లో జరిగాయని ఈ పోటీలలో అనంతపురం జిల్లా జట్టులో ఉన్న వైష్ణవి అత్యంత ప్రతిభ కనబరిచి కృష్ణా, ప్రకాశం, గుంటూరు జిల్లా జట్లపై గెలుపొంది రెండో స్థానం నిలిచి సిల్వర్ మెడల్ సాధించారని. ఈ పోటీలలో వైష్ణవి అత్యంత కీలకంగా వ్యవహరించారని ప్రశంసించారు. గ్రామస్తులు తోటి విద్యార్థినీలు కూడా వైష్ణవి ప్రతిభను ప్రశంసించారు.

వ్యవసాయ శాఖ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్, వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పోతుకుంట గ్రామం వద్ద రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రస్తరించార్జ్ మహేష్ చౌదరి కూడా పాల్గొన్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశాన్ని కూడా వివరించామని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సేవలు, అన్నదాత సుఖీభవ, రాయితీపై డ్రిప్పు పరికరాలు, పొలం పిలుస్తోంది మొదలైన పథకాలు గూర్చి తెలియజేయడం జరిగిందని తెలిపారు. తదుపరి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని సచివాలయ సిబ్బంది ద్వారా తెలియజేశారు. గ్రామాల్లో పర్యటించి రైతుల వివరాలు సేకరించాల్సి ఉందని కావున రైతు సోదరులు కూడా సచివాలయ ఉద్యోగులకు సహకార అందించాలని వారు తెలిపారు.

రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-శెట్టూరు: భారత రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల స్థాయి రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని ములకలేడు లక్ష్మంపల్లి గ్రామంలో రేపటి రోజు ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జిలాన్ భాష తెలిపారు కార్యక్రమానికి ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసిలు సర్పంచులు మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రఘురామారావు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని బాలాజీ డీఎడ్ కళాశాలలో ఈనెల 25 నుండి 30వ తేదీ వరకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ పరమ పూజ రవిశంకర్ గురుదేవ్ ఆశీస్సులతో, హిందూపురం నియోజకవర్గం లో హ్యాపీనెస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు యోగా టీచర్ శ్రీనివాస్ రెడ్డి ఒక పథకంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ ప్రాణాయము సుదర్శన క్రియ, ధ్యానము శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొని ఆరోగ్యం ,ఆనందము, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నుండి విముక్తి పొందాలని ఆకాంక్షించారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల 30 నిమిషాల నుండి 8 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈ యోగా శిక్షణ కార్యక్రమం ఉంటుందని, కావున పుర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు9441904413, 9885391255, 8374162765 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

ఎంపీటీసీ కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-శింగనమల : గార్లదిన్నె మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ1 విజయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి ఎగువపల్లి గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ ఎగువపల్లిసభ్యులను పరామర్శించారు. మృతురాలి భర్త రవి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విజయలక్ష్మి ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ కార్యకర్తలను ఎగువపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త దొడ్లో రామాంజనేయులు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న అనంతరం, ఆయనను స్వయంగా కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన ఎంపీఈఓ కొట్టాల లక్ష్మీనారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సర్పంచ్‌లకు మూడు రోజుల శిక్షణ

విశాలాంధ్ర-అగళి: గ్రామాల పరిశుభ్రత పచ్చదనం పై మూడు రోజుల శిక్షణ కారక్రమాన్ని ఎంపీడీవో జి.గంగాధర్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్‌డిజిలు) స్థానిక స్థాయికి తీసుకువచ్చి, గ్రామాలు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల్లో వాటిని అనుసంధానించే ప్రక్రియ 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి గ్రామ పంచాయతీల స్థాయిలో ప్రణాళికలు రూపొందించడం, అమలు చేయడం ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఈ శిక్షణకు ఎంపీపీ రేణుక కామరాజు, ఏఓ రాజేంద్రప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో పద్మ, ఎంఆర్‌సి వెంకటేష్ బాబు, పంచాయతీల కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సర్పంచుల, ఉప సర్పంచులు హాజరయ్యారు.

వడ్డెర కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చిలమత్తూరు : చిలమత్తూర్ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో నివాసముంటున్న నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం మంగళవారం మండల కన్వీనర్ శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు, జి.లక్ష్మీనారాయణయాదవ్ వారికుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ .కన్వీనర్ భాస్కర్, సుకన్య వెంకటేష్, పాలేపల్లె వెంకటేష్, పాల్గొన్నారు.

దీపిక టీం సభ్యులందరికి మాల మహానాడు సంఘం తరపున శుభాకాంక్షలు

విశాలాంధ్ర-అమరాపురం: మహిళ అందుల ప్రపంచ టి 20 వరల్డ్ కప్ గెలిచిన భారతదేశ మహిళల కెప్టెన్ కుమారి దీపిక టీం సభ్యులందరికీ మడకశిర నియోజకవర్గం మాల మహానాడు సంఘం తరఫున శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మాల మహానాడు అధ్యక్షులు పాండురంగప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతీయ మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం హేమావతి పంచాయితీ తంబాలహట్టి గ్రామస్తులు శ్రీమతి చిత్తమ్మ శ్రీ చిక్క రంగప్ప దంపతుల కుమార్తె ముద్దుబిడ్డ కుమారి దీపిక తల్లిదండ్రులకు కూడా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

ఇల్లు లేని ప్రతి ఒక్కరినీ గుర్తించండి

విశాలాంధ్ర-హిందూపురం : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు, పట్టణంలోని ప్రతి వార్డులను ఇప్పటివరకు ఇల్లు పట్టాలు పొందిన వారిని, ఇల్లు లేని వారిని గుర్తించాలని, వారికి త్వరలోనే ఇంటి పట్టాలు మంజూరు చేయడం హౌసింగ్ స్కీమ్స్ ద్వారా గృహ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, అందుకు గ్రామ కార్యదర్శులు ఇంటింటా సర్వేని పారదర్శకంగా నిర్వహించాలని, మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, కమిషనర్ మల్లికార్జున, డిప్యూటీ తాసిల్దార్ మొయినుద్దీన్ తదితరులు తెలిపారు. అందుకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్త మృతి.. నివాళులు

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని తిమ్మాలాపురం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ దళిత నాయకుడు నరసింహప్ప గుండెపోటుతో మంగళవారం ఉదయం మరణించాడు. మడకశిర వైసీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప మృతుడి స్వగ్రామం చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం పూలమాలవేసి నివాళులర్పించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీకు మీ కుటుంబానికి అండగా ఉంటుందని అధైర్యం పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీలర్ హనుమంతరాయప్ప, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

చేతికందే ఎత్తులో విద్యుత్ వైర్లు

ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలోని ధనుంజయ మంజు నాథ్ తారేగౌడ్ అనే రైతు పొలంలో 11 కేవీ విద్యుత్ వైర్లు మనుషులకు చేతికందేలా వేలాడుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పరిస్థితి ఇలానే ఉంటే భవిష్యత్తులో రైతు పొరపాటున ఏమైనా విద్యుత్ వైర్లకు బలివ్వడం ఖాయమని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు రైతు పొలాలను సందర్శించి చేతికందే విధంగా ఉండే విద్యుత్తు వైర్లను తొలగించాలని విద్యుత్ అధికారులను కోరుకుంటున్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం..

విశాలాంధ్ర-రొళ్ల: రైతన్నా మీ కోసం' కార్యక్రమాన్ని మండలంలోని హులికుంట, అవిన కుంట గ్రామాల్లో మంగళవారం అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. రైతు సేవా కేంద్రం నాయకులు సచివాలయ ఉద్యోగుల ద్వారా ప్రతి రైతు దగ్గరకు రైతన్నా. మీ కోసం కరపత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తున్నారని. ప్రభుత్వ మద్దతు-రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ.14 వేల చొప్పున అర్హత ఉన్న రైతు కుటుంబాలకు జమా చేసారని తెలియజేసి ప్రభుత్వం నుంచి రైతులు లబ్ది పొందుతున్న వివిధ రకాల పథకాలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు గురించి తెలియజేసారు.. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం,మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐబిసి డైరెక్టర్ రామకృష్ణ తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు పాల్గొన్నారు.

రైతులు మెళకువలు పాటించాలి

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ సబ్సిడీ పనిముట్లు పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, టిడిపి మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప, మందలపల్లి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మద్దనకుంటప్ప, లాయర్ శివకుమార్ టిడిపి గుడిబండ క్లస్టర్ చిత్ర శేఖర్‌లు రైతులకు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి వ్యవసాయ రంగంలో రైతులు మేలకువలు పాటించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్విని చేసుకోవాలని చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం అధికారి సృజన్ డీలర్ జానీ అలియాస్ జనార్ధన్ పాల్గొన్నారు.

బాబా ఫక్రుద్దీన్ ఉరుసు గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన హజరత్ బాబా ఫక్రుద్దీన్ , బాబయ్య స్వామి 753 ఉరుసుకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మర్యాదపూర్వ కలిసి ఉరుసు ఉత్సవాలకు ఆహ్వానించిన దర్గా పీఠాధిపతి తాజ్ బాబా ముస్లిం మత పెద్దలు, మంత్రి చేత ఉరుసు ఉత్సవాల గోడ పత్రికలను విడుదల చేయించారు, మంత్రి సవిత మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచనలు ఇచ్చారు.

నూతన గృహాల కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర- గుడిబండ: మండలంలోని జంబలబండ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో హౌసింగ్ ఏఈ త్రిశూల్ విస్తృతంగా పర్యటించి ఇల్లు లేని నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 పథకం కింద అర్హులైన లబ్ధిదారుల అందరు గ్రామపంచాయతీ లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు సంప్రదించి ఆధార్ కార్డు రేషన్ కార్డ్ బ్యాంక్ ఖాతా కుల ధృవీకరణ ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తోపాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డ్ జిరాక్స్ కాపీలను అందించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.అనంతరం ఆయన కేకతి గ్రామంలో ఉన్న అర్హులైన వారికి ఆన్‌లైన్‌లో నూతన గృహాల మంజూరు కొరకు ఆవాజ్ ప్లాన్ 2024 యాప్ నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు నవంబర్ 30వ తేదీలోగా అర్హులైన వారందరూ నమోదు చేసుకోవాలని కోరారు.

హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు సహించం

విశాలాంధ్ర -రాయదుర్గం: హిందూ దేవుళ్లపై, దేవాలయాలపై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిని ఇకపై హిందూ సమాజం సహించబోదని విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవిరెడ్డిపల్లి రాజేష్ హెచ్చరించారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ఆంజనేయ స్వామిపై చేసిన వ్యాఖ్యలు, అలాగే తిరుపతిలో యాంకర్ శివ జ్యోతి లడ్డు ప్రసాదంపై మాట్లాడిన విధానం హిందువులను బాధించిందని పేర్కొన్నారు.ఇద్దరూ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకపోతే హిందూ సమాజం ఆందోళనలు చేపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు మద్దిలేటి సత్యనారాయణ, మాదుగొండే మల్లికార్జున, బజరంగదళ్ సంయోజక్ వగ్గా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-కణేకల్లు: మండలం పరిధిలోని గంగాలాపురం గ్రామంలో ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకంలోని అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రైతులకు ప్రకటించిన 20,000/- రూపాయలలో ఇప్పటికే 1 మరియు 2విడతలలో విడుదల చేసిన 14000/-రూపాయలు గురించి రైతలకు వివరించి, కరపత్రాలను ఇవ్వడం జరిగింది.ఇందులో టీడీపీ నాయకుడు బోయ మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ..

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలం పరిధిలోని కల్లేకుర్తి గ్రామం లో మంగళవారం రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి ఆదేశాల మేరకు రచ్చబండ మరియు కోటి సంతకాలు కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు అనుబంధం అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ కరపత్రాలు పంపండి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం బాధనహల్ గ్రామంలో రైతన్న మీకోసం, అన్నదాత సుఖీభవ, సూపర్ సిక్స్ కార్యక్రమాలు కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో మన నియోజకవర్గ శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు నాయకత్వంలో, పై తెలిపిన కార్యక్రమాల గురించి, ఇంటింటికి వెళ్లి కార్యక్రమాల గురించి తెలియజేసి నట్లు మండల కన్వీనర్ మోహన్ రెడ్డి తెలిపారు అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల అకౌంట్లో పడినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ ఈకార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రైతన్నా మీ కోసం

విశాలాంధ్ర - అగళి : మండలం లోని ఇనగాలూరు, డొక్కలపల్లి,హెచ్ డి హళ్లి, నరసంబుది గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ, పట్టు పరిశ్రమ,శాఖ అధికారులు రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న వివిధ రకాల పథకాలు గురించి రైతులకు మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.పట్టు పరిశ్రమ లో రైతులకి గల వివిధ రకాల పథకాలు, ప్రోత్సహకాలు గురించి, మల్బరి నాటి నందుకు జనరల్ కేటగిరి రైతులకి ఎకరాకు రూ. 22500 , యస్.సి, యస్.టి రైతులకి ఎకరాకు రూ.27000, అలాగే టైపు 1 షెడ్డు వెడల్పు 20 అడుగులు పొడవు 50 అడుగులు ఉంటే పట్టు పరిశ్రమ ద్వారా రూ.337500, టైపు 2 షెడ్డు వెడల్పు 20 అడుగులు పొడవు 35 అడుగులు ఉంటే పట్టు పరిశ్రమ ద్వారా రూ.247500 లబ్ది పొంద వచ్చు అని అలాగే ఉపాధి హామీ ద్వారా మల్బరీ నాటుకున్నందుకు కూడా ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలియజేసారు.రైతులందరూ కూడా పట్టు గుళ్ల కేజీ రేటు దాదాపు 900 ఉందని అవకాశం ఉన్న రైతు సోదరుల మల్బరి పంట సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని మడకశిర డివిజన్ పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు హనుమంతరాయ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.